The project work done by B.Tech. students of EEE branch was shortlisted for the event " National Level Innovation Challenge Competition " conducted by IIT,Delhi and MIT,USA. In this event , totally 26 projects were selected from India and among this the project done by 2013 batch students of EEE department was shortlisted for presentation at IIT,Delhi on 14.7.17. Dr M.Umavani ,HOD of EEE, Dr.K.Apparao ,Principal appreciated and congratulated the students .

The students details are

1. Madhu Simma
2. Rambabu Gandikota
3. Uday Kiran Ch

ఆంధ్రభూమి 30/6/2017

## జాతీయ స్థాయి పోటీలో ఎల్బీఆర్సీఇ విద్యార్థి ప్రతిభ

మైలవరం, జూన్ 29: జాతీయ స్థాయి ఇన్నోవేషన్ చాలెంజ్ కాంపిటిషన్‌లో స్థానిక ఎల్బీఆర్సీఇ విద్యార్థి విశేష ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ అప్పారావు గురువారం తెలిపారు. కళాశాలలోని ఈఈఈ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి ప్రాజెక్ట్ వర్క్‌గా చేపట్టిన అంశంలో ఈవిద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు వెల్లడించారు. ఈప్రాజెక్ట్ వర్క్ కార్యక్రమాన్ని ఐఐటి ఢిల్లీ, అమెరికాలోని మిట్ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈపోటీలలో జాతీయ స్థాయిలో మొత్తం 26 ప్రాజెక్ట్‌లు ఎంపిక కాగా తెలుగు రాష్ట్రాల నుండి ఒకే ఒక్క ప్రాజెక్ట్ ఎంపికైందని అది తమ కళాశాల విద్యార్థికి దక్కడం గర్వకారణంగా ఉందని తెలిపారు. జూలై 14న ఢిల్లీలో జరిగే ఫైనల్ కాంపిటిషన్‌లో పాల్గొని ప్రాజెక్ట్‌ను ప్రదర్శిస్తారని విభాగాధిపతి ఉమావాణి వెల్లడించారు. విద్యార్థిని పలువురు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఈనాడు

## జాతీయస్థాయి పోటీలకు ప్రాజెక్టు ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే: ఐఐటీ దిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్ పోటీలకు తమ కళాశాల ఈఈఈ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు ఎంపికైనట్లు మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు, ఈఈఈ విభాగాధిపతి ఎం.ఉమావాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు దేశ వ్యాప్తంగా మొత్తం 26 ప్రాజెక్టులు ఎంపిక కాగా తెలుగు రాష్ట్రాల నుంచి తమ కళాశాల ఈఈఈ చివరి సంవత్సరం విద్యార్థుల తయారు చేసిన ప్రాజెక్టు మాత్రమే ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో మొత్తం మూడు రౌండ్లు నిర్వహించగా, చివరి వరకు మా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని తెలిపారు. జులై 14న దిల్లీ ఐఐటీలో జరిగే తుది పోటీల్లో ప్రాజెక్టును ప్రదర్శిస్తారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను యాజమాన్యం, ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.



ప్రతిభ చాటిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అప్పారావు, ఉమావాణి తదితరులు

LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGG.
LIBRARY



నాదేశం.

## యల్.బి.ఆర్.సి.ఇ.ఈ.ఈ విభాగం విద్యార్థుల ప్రతిభ

మైలవరం, ఎస్బీ న్యూస్ : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఈ.ఈ.ఈ విభాగం చివరి సంవత్సర విద్యార్థులు ప్రాజెక్ట్‌వర్క్‌గా చేపట్టిన అంశం "photo voltaic powered standby reduction socket" జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్ కాంపిటీషన్‌లో సెలెక్ట్ అయినట్లు ఈ.ఈ.ఈ విభాగాధిపతి డాక్టర్.యం.ఉమారాణి తెలిపారు. ఈ కాంపిటీషన్‌ని IIT ఢిల్లీ మరియు maschute institute of technology(MIT), ఖ.నా వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు జాతీయ స్థాయిలో మొత్తం 26 ప్రాజెక్టు ఎంపిక కాగా, తెలుగు రాష్ట్రాల నుండి ఒకే ప్రాజెక్టు, అది లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల నుండి ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ మొత్తం 3 రౌండ్లు జరిగినట్లు, చివరి రౌండ్ వరకు తమ విద్యార్థులు పోటీపడి నెగ్గినట్లు, తమ విద్యార్థులు జూలై 14న IIT ఢిల్లీలో జరగబోయే ఫైనల్ కాంపిటీషన్‌లో పాల్గొని తమ ప్రాజెక్ట్‌ని ప్రదర్శిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఈ.ఈ.ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.